


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## కర్నూలు | నంద్యాల

సోమవారం | 27 జనవరి 2025 పేజీలు 8


# ఏపి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు శ్రీకారం

- ప్రారంభించినట్లు ప్రకటించిన వ్యవస్థాపక చైర్మెన్ టిజి.వెంకటేష్
- సినిమాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నది రాయలసీమ వాసులే
- రాయలసీమలో అనేక సినిమాలుచిత్రీకరణ చేసుకున్నాయి
- ఇక్కడకు సినిమా పరిశ్రమ రావాల్సిన అవసరం ఉంది
- ఈ ప్రాంతంలో సినిమాలు తీస్తే సహకరిస్తాం మాజీ మంత్రి,మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విభజన జరిగిన దశాబ్ద కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు శ్రీకారం చుట్టారు. దీనికి కర్నూలు వేదికైంది. ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ప్రారంభిస్తున్నట్లు మాజీ మంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు,సంస్థ వ్యవస్థాపక చైర్మన్

మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న టిజి.వెంకటేష్

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెరేడ్ మైదానంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ రాజకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణాతో కలిసి మైదానంలో పెరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పెరేడ్ మైదానంలో వివిధ ప్లాటూన్లు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించాయి. ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా,జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీసులు,వివిధ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ఈసందర్భంగాజిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిపై గణతంత్ర

మిగతా 2లో



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

➡ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



పెరేడ్ మైదానంలో పోలీస్ దళాల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రంజిత్ బాష



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాను సుసంపన్నమైన జిల్లాగా అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషపిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన కలెక్టర్ హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతి కొరకు నిరంతరం పాటుపడిన మహనీయుల త్యాగాలు స్పూర్తిదాయకమని, వారి స్ఫూర్తితో వారి బాటలో పయనించి ప్రజాసేవకు, ప్రగతికి మనవంతు బాధ్యతగా కృషి చేద్దామన్నారు.స్వాతంత్రానంతరం రాజ్యాంగం అమలులోకి వచ్చి భారతదేశం

మిగతా 2లో



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

## అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్

■ పరిశీలించిన జిల్లా కలెక్టర్ రంజిత్ బాష



2లో

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

దేశభక్తి గీతాలు,జానపద గేయాలకు ప్రదర్శనలు



7లో

## ఆకట్టుకున్న ప్రభుత్వ విభాగాల శకటాలు





2లో

నంద్యాల జిల్లా గణతంత్ర దినోత్సవం

# "సంథింగ్ స్పెషల్"

- ఉత్తమ సేవ 'ప్రశంసాపత్రాలు లేని' గణతంత్ర దినోత్సవ వేడుకలు
- పోలీసు శాఖలో అత్యుత్తమ సేవా పురస్కారాలు
- సబ్ జైలు.విజిలెన్స్.టూరిజం,యాంకరింగ్‌లకు మరో పది ప్రశంసాపత్రాలు
- ప్రశంసాపత్రాలకు నోచుకోని మిగిలిన ప్రభుత్వ శాఖలు
- కొత్త జిల్లాలో మొదటిసారి సన్మానానికి నోచుకోని స్వాతంత్ర్య సమరయోధులు
- జిల్లాలో మొదటిసారి ప్రభుత్వ శాఖలకు గ్రేడింగ్
- మొదటి మూడు స్థానాల్లో పంచాయతీరాజ్,వ్యవసాయశాఖ, డబ్ల్యూడి అండ్ సిడబ్ల్యూ,రెవెన్యూ

7లో



షీల్డ్ అందుకుంటున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ

సూర్య



# ఏపి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

టి.జి.వెంకటేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపి ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉండేదని, రాష్ట్ర విభజన తర్వాత అది హైదరాబాద్‌కు పరిమితం కాగా, ఇప్పుడు ఏపిలో దాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. మద్రాసు రాష్ట్రంలో ఉన్న సమయంలో తమిళనాడు సినిమాలకు పుట్టిల్లుగా ఉండిందని ఆయన గుర్తు చేశారు. మద్రాస్‌లో రాయలసీమకు చెందిన అనేక మంది పెద్ద పెద్ద స్టూడియోలు నిర్మించి సినిమాలకు ప్రాణం పోశారని ఆయన చెప్పారు. సినిమా నిర్మాణాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని రాయలసీమ వాసులే ఎక్కువగా చేస్తున్నారని ఆయన చెప్పారు. అడపాదడపా ఇక్కడ సినిమా నిర్మాణాలు జరిగినా సినీ రంగానికి రాయలసీమను వేదికగా సినీవర్గాలు చేసుకోలేదని ఆయన అన్నారు. సినిమా నిర్మాణం, చిత్రీకరణ రాయలసీమలో జరగాలని ఆయన ఆకాంక్షించారు. కళలకు ప్రాణం పోసింది రాయలసీమేనని ఆయన చెప్పారు. సినీ షూటింగ్‌లకు అవసరమైన లోకేషన్లు రాయలసీమలో అందుబాటులో ఉన్నాయని, దీన్ని ఉపయోగించుకోవాలని సినీ పరిశ్రమను ఆయన కోరారు. రాయలసీమ వాసులను ప్రోత్సహించడానికి సినిమా పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతోనే ఏపి ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఊపిరి పోస్తున్నామని, కలిసి వచ్చే వాళ్లందరినీ కలుపుకుని దీన్ని విస్తృతం చేస్తామని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు సినీ పరిశ్రమ రావాలన్న లక్ష్యంతోపాటు రాయలసీమలో సినీ నిర్మాణం, చిత్రీకరణ జరగాలని తాము కోరుతున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారాలు, అనుమతులు కావాలన్నా తాము ఇప్పిస్తామని ఆయన చెప్పారు. రాయలసీమలో సినీ స్టూడియోలు నిర్మించాలని ఆయన సినీపరిశ్రమ పెద్దలను ఆహ్వానించారు. తెలంగాణా రాజధాని హైదరాబాద్ కేంద్రంగా పాన్‌ఇండియా సినిమాలను నిర్మిస్తుండడాన్ని ఆహ్వానిస్తున్నామని ఆయన అన్నారు. పెద్ద హీరోలు ఐదారేళ్లకు ఒక సినిమా తీస్తున్న కారణంగా ఇండస్ట్రీలోని చిన్న నటులు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వాళ్లకు అండగా నిలిచేందుకు చిన్న సినిమాలు రావలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. కర్నూలు కేంద్రంగా నిర్మించిన అనేక సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయని, కర్నూలుకు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ తదితర కేంద్రాల నుండి వేగంగా చేరుకునేందుకు అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయని, విమానాశ్రయం కూడా ఉందని, వీటిని సినిమా రంగం ఉపయోగించుకుని ఈ ప్రాంతంలో సినిమాలు తీసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సినీ దర్శకుడు బికె కరణ్, వ్యవస్థాపక సలహదారుడు, ఏపిఎఫ్‌సిసి మాజీ అధ్యక్షుడు, సినీ నిర్మాత బివి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వి.సుబ్బారెడ్డి, ఉపకార్యదర్శి కస్తూరి శేఖర్, కోశాధికారి పత్తి ఓబులయ్య, కార్యవర్గ సభ్యులు కెజె రెడ్డి, మహమ్మద్‌మియ, న్యాయవాది దాశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ప్రభుత్వ విభాగాల శకటాలు





**కర్నూలు,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కర్నూలు పెరేడ్ మైదానంలో నిర్వహించిన పతాకావిష్కరణ కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రభుత్వ శాఖలు తమతమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. సమగ్ర శిక్ష అభియాన్, విద్యాశాఖలు ప్రదర్శించిన శకటం మొదటి బహుమతి ఎంపికైంది. రెవెన్యూ, వ్యవసాయశాఖల శకటాలు రెండవ బహుమతికి ఎంపికయ్యాయి. డ్వామా, వైద్యఆరోగ్యశాఖ శకటాలు మూడవ బహుమతికి ఎంపికయ్యాయి. కార్యక్రమంలో 13 శాఖలు తమతమ శకటాలను ప్రదర్శించాయి. డిఆర్‌డిఏ, డ్వామా, గృహనిర్మాణశాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖ, పౌరసరఫరాల శాఖ, సర్వశిక్ష అభియాన్ మరియు విద్యాశాఖ, రెవిన్యూ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, సోషల్ వెల్ఫేర్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, అటవీశాఖ, పోలీసుశాఖ, అగ్నిమాపకశాఖ, ఏపి ఎస్పీడిసిఎల్ శాఖలు శకటాలను ప్రదర్శించాయి.

# అభివృద్ధి కార్యక్రమాలపై స్టాల్స్



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెరేడ్ మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు తమతమ శాఖ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేశాయి. జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష పతాకావిష్కరణ అనంతరం ఆయా స్టాల్స్‌ను పరిశీలించారు. సమాచార పౌర సంబంధాల శాఖ, వైద్య మరియు ఆరోగ్యశాఖ, సమగ్ర శిక్షామరియు పాఠశాల విద్యాశాఖ,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ-మెప్మా, డిఆర్‌డిఏ-సెర్ప్, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, పౌరసరఫరాల శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, చేనేత మరియు జౌళిశాఖ, పశు సంవర్ధకశాఖ, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్, రెడ్ క్రాస్, ఉద్యానశాఖ, సూక్ష్మనీటిసాగు శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. ఇందులో సూక్ష్మనీటిసాగు (ఏపిఎంఐపి) స్టాల్‌కు మొదటి బహుమతి లభించగా, ఉద్యానశాఖ స్టాల్స్‌కు రెండవ బహమతి దక్కింది. డిఆర్‌డిఏ-సెర్ప్ స్టాల్స్ మూడవ బహుమతికి ఎంపికయ్యాయి.

# నేషనల్ హైవే పనులను పరిశీలించిన మంత్రి బి.సి



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** నంద్యాల జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి పనులను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆదివారంనాడు గోస్పాడు మండలం పసురపాడు గ్రామం వద్ద 544బి రహదారి పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు జాతీయ రహదారిని అందుబాటులోకి తీసుకొని రావాలని వారు తెలిపారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)



సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. దేశానికి ఎంతో గర్వకారణమైన రాజ్యాంగ రచనలో కర్నూలు జిల్లా వాస్తవ్యులు, స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ నాగప్ప ముసాయిదా కమిటీలో సభ్యులు కావడం జిల్లాకు గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. స్వర్ణాంశ్రీద 2047 విజన్ ప్లాన్‌ను రూపొందించి అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు సేవా రంగాల్లో స్థూల ఉత్పత్తి, విలువలు పెంపొందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసాతో పింఛన్ల పెంపు చేపట్టి వరుసగా నాలుగు నెలలు 99శాతం అందజేసి కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కొరకు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపిఐఐసి ఆధ్వర్యంలో 9,936 ఎకరాల్లో మెగా ఇండస్ట్రియల్ హబ్‌ను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. 300 ఎకరాల్లో డ్రోన్ హబ్, 1200 ఎకరాల్లో ఎలక్ట్రికల్ వెహికల్ పార్క్, 150 ఎకరాల్లో సెమికండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు ఎంఓయు జరిగిందన్నారు. గుట్టపాడు క్లస్టర్‌లో 900 ఎకరాల్లో ఫార్మా ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే ఉచిత ఇసుక, గృహనిర్మాణ రంగాల్లో పురోగతి కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టామన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగ స్థూల ఉత్పత్తి విలువ పెంపు లక్ష్యంగా నూతన వ్యవసాయ విధానాల అమలుపై దృష్టి పెట్టామన్నారు. ఉపాధి హామీ, సాంఘిక సంక్షేమం, బిసి సంక్షేమం, మహిళా సాధికారత, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యం వంటి రంగాలపై ప్రభుత్వ కార్యాచరణకు పిలుపునిచ్చారు. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టామన్నారు. అలాగే విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, జలవనరులు, అటవీ విస్తరణ పెంపు, పరిశుభ్రత, చేనేత సంక్షేమం, పర్యాటక రంగం, నైపుణ్యాభివృద్ధి, భూసమస్యల పరిష్కారం వంటి వాటి రంగాల్లో పురోగతిని వివరించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, సేవా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకమంలో కర్నూలు ఎంపి బస్తి పాటు నాగరాజు, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా ఇంఛార్జ్ ఎస్పీ హుసేన్‌పీరా, జాయింట్ కలెక్టర్‌డి.నవ్య,అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, వివిధ శాఖల అధికారులు,స్వాతంత్రసమరయోధులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్



పతాదిదళాలు మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న దృశ్యం

సందేశం ఇచ్చారు. నంద్యాల జిలాళ్లలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమానికి ఘనచరిత్ర కలిగి ఉందన్నారు. ఈ ప్రాంతంలో రేనాటి సూర్య చంద్రులుగా ఖ్యాతి గడించి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని, కఠినమైన కరువులో ఈ ప్రాంత ప్రజలను ఆదుకున్న అన్నదాత బుడ్డా వెంగళరెడ్డిని స్మరించుకోవాలన్నారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 2024 జూన్ మాసం నుంచి 8,216 అర్జీలలో 7,106 సమస్యలను నాణ్యతగా పరి ష్కరించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 489 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 3,633 విజ్ఞప్తులను రైతుల నుంచి స్వీకరించి ఇప్పటి వరకు 1483 అర్జీలను పరిష్కరించామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో అన్న క్యాంటీన్లతో రుచికరమైన ఆహార పదార్థాలను రూ.5లకే అందిస్తున్నామన్నారు. జలవనరుల రాజధాని అయిన శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగునీటి కాలువల ద్వారా గత ఖరీఫ్‌లో 5లక్షల30వేల ఎకరాలకు సాగునీటి అందించామన్నారు. ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో ప్రజలు భాగస్వాములైన పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు దేశభక్తిపై ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో మొదటి బహుమతి శాంతిని కేతన్, రెండో బహుమతి జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్, మూడో బహుమతి ఎల్‌కేఆర్ హైస్కూల్, శకటాలకు సంబంధించి మొదటి బహుమతి ఏపీ ఎంఐపి, హార్టికల్చర్, రెండో బహుమతి స్త్రీ శిశు సంక్షేమ శాఖ , మూడో బహుమతి డీఆర్‌డీఏ, విద్యాశాఖ, ఎగ్జిబిషన్ స్టాళ్ళకు సంబంధించి బహుమతులు అందజేశారు. అలాగే కలెక్టరేట్‌లో 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం కలెక్టరే ట్‌లో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పతాకా విష్కరణ చేసి జాతీయ జెండాకు వందనం గావించిన తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జేసీ మాట్లాడు తూ ప్రపంచంలోనే అత్యుత్తమైన మన రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు నిబద్ధత ఉండా లన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్వో రాము నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవి, నాగభూషణం, అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, పాల్గొన్నారు.



గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల గ్రామీణ నృత్య ప్రదర్శనలు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ప్యాపిలిలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ప్యాపిలి గ్రామ పంచాయితీ కార్యాలయం నందు ఎంపిడిఓ శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రియదర్శినీ స్కూల్ విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. ఈ ప్యాపిలి గ్రామ పంచాయితీ సర్పంచ్ లక్ష్మిదేవి, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, ఈఓఆర్‌డి బాలకృష్ణ, ఈఓ శివకుమార్‌గౌడ్, ఏపిఓలు వెంకటరమణ, రవీంద్ర, వార్డు సభ్యులు వెంకటేష్, ఎస్‌కె. వలి, మత్తుబాబు, పుల్లయ్య, జక్కల శీను,పంచాయితీసిబ్బంది,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

**పోలీసుస్టేషన్‌లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు :** ప్యాపిలి పోలీసుస్టేషన్ ఆవరణలో ఆదివారం సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**తహశిల్దార్ కార్యాలయంలో :** మండల తహశిల్దార్ కార్యాలయంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశిల్దార్ భారతి జాతీయ జెండాను ఎగురవేసి, మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. రెవెన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



**దేవనకొండ మేజర్ న్యూస్ :** నేటి అత్యాధునిక సమాజంలో యువకులు తన ప్రతిభతో పాటు దేశభక్తిని కూడ చాటాలని దేవనకొండ సిఐ వంశీనాథ్ విధ్యార్థులకు పిలుపునిచ్చారు. గణతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన దేవనకొండతో పాటు మండల ఫరిదిలోని తెర్నేకల్,పి.కోటకొండ,కుంకనూరు తదితర గ్రామాలలో ఆయా ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ సచివాలయాలు నందు మరియు రెయిన్‌బో హై స్కూల్,విబిఆర్ జ్ఞానసుధ పాఠశాలల నందు విధ్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలతో ఆలరించారు.దేవనకొండలోని యఫ్ఆర్ హై స్కూల్ నందు కరెస్పాండెంట్ రఘునాథ్ ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిఐ వంశీనాథ్ ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు 15 మరియు జనవరి 26న మన దేశంలో జాతీయ పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుం టున్నారని అయితే ఈ పండుగను జరుపుకోవడమే కాదు దేశ నాయకుల ఆశయాలను ఆచరిస్తూ దేశభక్తిని చాటాలని సూచించారు. అనంతరం విధ్యార్థులకు నిర్వహించిన పలు క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆయా పాఠశాల యాజమాన్యం బహుమతులను ప్రధానం చేసింది.



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రం లోని గ్రామాల్లో వాడవాడల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శోభారాణి, మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో సిఐ రామాంజు లు, ఎస్.ఐ శివాంజల్ ఆధ్వ ర్యంలో ముువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. మాధవరంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో టీడీపీ ఇంచార్జీ సోదరులు రామకృష్ణారెడ్డి, మంత్రాలయం జెడ్పిహెచ్ఎస్ పాఠ శాలలో హెచ్ఎం హంపయ్య, స్కూలు కమిటీ చైర్మన్ నరసింహులు ఆధ్వర్యల లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధూరు, సూగూరు, చిలకలడోన, కల్లుదేవకుంట, వగరూరు, తిమ్మాపురం, మాలపల్లె గ్రామాల్లో ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయా పాఠశాలలో విద్యార్థులకు ఆటలపోటీలు, వ్యాసంచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఆయా పాఠశాలలో విద్యార్థులు నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సర్పంచులు, విద్యా కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**జెండాను ఆవిష్కరిస్తున్న పెండేకంటి సుబ్రమణ్యం**

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలో 76వ గణ తంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మువ్వన్నెల జెండా ప్రభుత్వ, ఫ్రైవేట్ సంస్థల్లో రెపరెపలాడింది. స్థానిక ఆర్య వైశ్య సంఘం ప్రెసిడెంట్ పెండేకంటి సుబ్రమణ్యం ఆధ్వ ర్యంలో జెండాను ఆవిష్కరించారు. అలాగే సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి అబ్దుల్ రెహమాన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వరప్రసాద్ రావు, తహశీల్దార్ కార్యాలయంలో పవన్‌కుమార్‌రెడ్డి, సబ్‌రిజిస్టార్ కార్యాల యంలో శివకుమార్, ట్రె జరీ కార్యాలయంలో సురేష్, ఆర్ అండ్ బి కార్యాలయంలో డిఈ సునీల్ రెడ్డి, సర్కిల్ కార్యా లయంలో సిఐ హనుమంతు నాయక్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై మల్లికార్జున్ రెడ్డి, గ్రామ పంచాయితీలో ఈఓపిఆర్‌డి ప్రకాష్ నాయుడు, అన్ని ప్రభుత్వ, ఫ్రైవేట్ కళాశాలల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, కరస్పాండెంట్‌లు, ప్రిన్సిపాల్‌లు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహించారు.

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు**

కోవెలకుంట్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఏడాది ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు దేవీ జ్యువెలర్స్ అధినేత పెండేకంటి సుబ్రమణ్యం, విజయలక్ష్మీ దంపతులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కళాశాల అభివృద్ధికి రూ.లక్ష ఎఫ్‌డి చేసి వచ్చే వడ్డీతో ప్రతి ఏడాది నలుగురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. జూనియర్ కళాశాలకు రూ.10 వేలు విలువ చేసే 5 కుర్చీలు ఇవ్వడం జరిగింది. పెండేకంటి నాగరాజు, గడ్డం నాగేశ్వర్ రెడ్డి, నాట్ల వెంకటేశ్వర్ రెడ్డి, శిల్పా సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గణతంత్ర వేడుకలు ప్రధానోపాధ్యా యురాలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి సభనుద్దేశించి మాట్లాడుతూ, సర్వసత్తాక ప్రజాస్వామ్య సౌమ్యవాద లౌకీక గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. అనంతరం జెడ్పిటీసీ దొరబాబు మాట్లాడుతూ, రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను కాపాడుకుంటూ ప్రాథమిక విధులను నిర్వర్తిస్తూ, దేశాభివృద్ధికి కృషి చేయాలని, అలాగే రాజ్యాంగ నిర్మాత గొప్పతనాన్ని కొనియాడారు. ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎక్కువ మార్కులు ఏలా పొందాలో తెలిపి అధిక మార్కులు తెచ్చుకున్న వారికి మొదటి బహుమతి 10,016లు, రెండవ బహుమతి రూ.7,016లు,మూడవ బహుమతి రూ.5,016లు ఇస్తానని తెలిపారు. అనంతరం సర్పంచ్ మూలింటి రాధమ్మ మాట్లాడుతూ, జాతి పునాదులైన సమానత్వం స్వేచ్ఛ న్యాయం సోదర భావం అనే నాలుగు స్తంభాలు మన దేశ భవిష్యత్తును ఉజ్వలంగా నిర్మిస్తుందని విద్యార్థులందరూ వీటిని పాటించాలన్నారు. స్కూలు విద్యా కమిటీ చైర్మన్ తాయన్న మాట్లాడుతూ, నైతిక విలువలు బాధ్యతను విద్యార్థులు పాఠశాలలో తెలుసుకొని నడవాలన్నారు. అనంతరం ఎంపిపి ఉమామహేశ్వరి ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**కోసిగి మేజర్ న్యూస్ :** కోసిగి మండలం లో 76గణతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా జరుపుకు న్నారు. తహశీల్దార్ రుద్రగౌడు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎకేంజ్ సిఐ భార్గవరాముడు, సిఐ మంజునాథ్, ప్రా థమిక ఆరోగ్య కేంద్రంలో, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో, పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో, బాలుర, బాలికల పాఠశాలలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను, నారాయణ డిగ్రీ కళాశాలలోను, ప్రభుత్వ జూనియర్ కళా శాలలోను, అన్ని ప్రభుత్వ పాఠశాలలోను వేడుకలు జరుపుకున్నారు. అలాగే జంపాపురం గ్రామంలో ప్రధానోపా ధ్యాయులు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ చేపట్టి పిరమి డ్‌తోపాటు వివిధ రకాలుగా విన్యాసాలతో విద్యార్థులు ప్రదర్శన చేపట్టడం జరిగింది. విద్యార్థుల ప్రదర్శన గ్రామస్తులను ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల, కార్యాలయాలు, బ్యాంకులు, వసతిగృహాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఆర్డిఓ కార్యలయంలో ఆర్డిఓ నాగజ్యోతి, ఎంపిడిఓ సుబ్రమణ్యం, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రత్నరాధిక, మున్సిపల్‌కార్యాలయంలో కమీషనర్ రమేష్ బాబు, ఆయా కార్యాలయాల్లో అధికారులు జెండాను ఎగురవేశారు. పట్టణంతో పాటు మండలంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలు బ్యాంకులు, కార్యాలయాలు, ఫ్రైవేటు సంస్థల వారు జెండాను ఎగురవేశారు.



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** వెల్దుర్తి మండలంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయం నందు తహశిల్దార్ చేతుల మీదుగా, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ చేతుల మీదుగా, స్తానిక పోలీసుస్టేషన్ ఆవరణంలో సిఐ చేతుల మీదుగా, బాలికల, బాలుర జడ్పిహెచ్‌స్కూళ్ళ యందు హెచ్ఎంల చేతుల మీదుగా ఎస్సి బాలుర వసతి గృహం నందు వార్డెన్ చేతుల మీదుగా వ్యవసాయ శాఖ కార్యాలయం నందు మండల వ్యవసాయశాఖ అధికారి చేతుల మీదుగా, వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్, పశువైద్యశాఖ కార్యాలయం నందు వెటర్నరీ వైద్యుడు చేతుల మీదుగా, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ చేతుల మీదుగా, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలయోగి గురుకుల పాఠశాలలో, కేజీబీవి గురుకుల పాఠవాలలో, మెయిన్ స్కూల్, హరిజనవాడ, వెలుగు కార్యాలయం, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయంలో, హౌసింగ్ కార్యాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ, ఫ్రైవేటు కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ముువ్వెన్నల జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించుకున్నారు.



**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర్య వేడుకలు**

**డోన్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక డోన్ నియో జకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయం నందు ఆదివారం 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను కూటమి నేతలు ఘనంగా నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్లజయసూర్యప్ర కాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయం నందు కూటమి నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ఫ్రైవేట్ పాఠశాలల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహానంది తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మహమ్మద్ దౌలా, దేవస్థానం కార్యాలయంలో ఏఈఓ మధు, పోలీసు స్టేషన్‌లో ఎస్సై రామ్మోహన్ రెడ్డి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం అంబమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, విద్యుత్ కార్యాలయంలో ఏఈ ప్రభాకర్ రెడ్డిలు జెండా ఆవిష్కరణ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని సచివాలయాల వద్ద ప్రజా ప్రతినిధులు జెండా ఆవిష్కరణలు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు దేశ భక్తి నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.



**గణతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ఎంఎస్ఆర్ (మన్నె సుబ్బారెడ్డి) కార్యాలయం నందు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి టిడిపి నాయకులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నె భరత్‌కుమార్‌రెడ్డి, పట్టణ టిడిపి బీసిసెల్ అధ్యక్షులు చక్రపాణిగౌడ్, రైతు కమిటీ నాయకులు కొచ్చెర్వు కురువ నాగన్న, పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, హనుమంతరెడ్డి, మండల టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కోనేటి కాశీవిశ్వనాథ్, మెట్ట మద్దయ్య, పట్టణ బీసిసెల్ అధ్యక్షులు నీలం ప్రభాకర్, తెలుగుయువత నాయకులు ఎర్రిస్వామిగౌడ్, మైనార్టీ నాయకులు ఆలీబాబా, తెలుగుయువత నాయకులు గుండాల జగన్, శేఖర్‌గౌడ్, వీరాంజి, డాన్‌శీను, మురళీ, ఖాజా, శ్రీను, దస్తగిరి, మహేశ్వరరెడ్డి, శ్రీధర్, డిష్ వలి, ఖాదర్, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# 400 మందికి గణతంత్ర సేవా పురస్కారాలు

## అందుకున్న వారిలో 32 మంది జిల్లా అధికారులు


మౌర్య భరద్వాజ్(సబ్ కలెక్టర్ ఆదోని)


బాబు ప్రసాద్ కర్నూలు డిఎస్పీ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష, ఇంఛార్జ్ ఎస్పీ హుసే న్‌పీరా, జాయింట్ కలెక్టర్ బి.నవ్య సమక్షంలో ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందజేశారు. అందుకున్న వారి లో 32 మంది జిల్లా అధికారులుండగా, 400 మందికి సేవా పత్రాలు అందించారు.

**ప్రశంసా పత్రాలు అందుకున్న వారు వీరే :** ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్, శ్రీశైలం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ బికె వెంకటేశ్వర్లు, కర్నూలు మునిసిపల్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, కర్నూలు ఆర్డీఓ కిడారీ సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి నాగరాజు, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి చంద్రశేఖరరెడ్డి, సమాచార శాఖ డిడి కె.జయమ్మ, మైనింగ్‌శాఖ డిడి రవిచంద్, జిల్లా విద్యాశాఖాధికారి కె.శ్యామ్యూల్ పాల్, ఆడిట్‌శాఖ డైరెక్టర్ కె.రమేష్‌బాబు, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆనంద్ రాజ్‌కుమార్, పౌరసరఫరాల శాఖ డిఎం నాగసుధ, పంచాయతీరాజ్ అధికారి జి.భాస్కర్, ట్రాన్స్‌పోర్ట్ డిటిసి శాంతకుమారి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.తులసీదేవి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నాగప్రసాద్, డిపిఎం అనుపమ, ఏపిఇడబ్ల్యుడి ఐసి ఇఇ లక్ష్మీనారాయణ, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ కిషోర్‌రెడ్డి, జిల్లా అటవీశాఖాధికారి పి.శ్యామల, డ్వామా పిడి పి.వెంకటరమణయ్య, హెచ్‌ఎన్ఎస్ఎస్ ఎస్ఇ డి.రాంగోపాల్, పంచాయతీరాజ్ ఎస్ఇ రామచంద్రారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ మహేశ్వరరెడ్డి, రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, జిజిహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, జిల్లా క్షయనివారణ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్, జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ రత్నరూత్, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆర్.మాధవి, డిఎస్‌డిఓ భూపతిరావు ఉన్నారు. ఎంపికైన సిబ్బందికి కూడా ఉత్తమ ప్రశంసా పత్రాలు అందించారు.


వెంకటేశులు(స్పెషల్ కలెక్టర్ శ్రీశైలం ప్రాజెక్టు)


ఎస్. రవీంద్రబాబు(కర్నూలు మున్సిపల్ కమిషనర్)


కిడారి సందీప్ (ఆర్డీవో కర్నూలు)


కే.జయమ్మ (డీడీ సమాచార శాఖ)


శామ్యూల్ పాల్ (డిఈవో)


శాంత కుమారి (డీటీసీ)


వెంకటరామయ్య (పీడీ డ్వామా)


శ్రీదేవి(రెసిడెన్షియల్ పాఠశాలల కోఆర్డినేటర్)


డాక్టర్. కె.వెంకటేశ్వర్లు(జిజిహెచ్ సూపరింటెండెంట్)


బి.భూపతి రావు(డి.ఎస్.డి.ఓ)


విజయశ్రీ(ఏవో కలెక్టరేట్)


కర్నూలు ఎస్పీ సిసి సాకేత్


డిఎస్పీ మహబూబ్ బాషా


పత్తికొండ డిఎస్పీ వెంకట రామయ్య


ఎస్.ఐ సిఐ కేశవరెడ్డి


సిఐ గుణశేఖర్ బాబు


రెండవ పట్టణ సిఐ నాగరాజ రావు


తాలుకా రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు


ఆదోని వన్ టౌన్ సిఐ శ్రీరాం


కర్నూలు డిపిఓ సీనియర్ అసిస్టెంట్ తేజ

# హత్యా రాజకీయాలను టీడీపీ ప్రోత్సాహించదు..నిజాలు తెలుసుకోండి



**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హత్యా రాజకీయాలను టీడీపీ ప్రభుత్వం ప్రోత్సాహించదని ఇన్‌చార్జ్ వీర భద్రగౌడ్,తనయుడు గిరి మల్లేస్‌గౌడ్‌లపై నిందను మోపడం సరికాదని ప్రతిపక్ష నాయకులు నిజా నిజాలను తెలుసుకొని మాట్లాడాలని మండల టీడీపీ నాయకులు మిక్కిలినేని శ్రీనివాసరావు,పంపనగౌడ అన్నారు.ఆదివారం టీడీపీ కార్యలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడారు.ఆలూరు మండలం అరికెర గ్రామ ఉపాధి పీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను దారుణంగా హత్య చేయడం బాధకరమన్నారు.హత్యా చేసిన కారకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.ఈరన్న హత్యకు ఎవరు కారకులన్న నిజాలు తెలుసుకోకుండా ఇతరులపై నింద మోపండం సరికాదన్నారు.40 సంవత్సరాలుగా వీరభద్రగౌడ కుటుంభం పార్టీ కోసం కృషి చేస్తున్నారని చెప్పారు.వారి తండ్రి కీర్తిశేషులు ముద్దబసవనగౌడ,కుమార్‌గౌడలతో పాటు వీరభద్రగౌడ,తనయుడు గిరిమల్లేశ్‌గౌడలు మంచితనంతో అటు పార్టీకి ఇటు ప్రజలకు మేలు చేస్తున్నారని చెప్పారు.హత్యా, శవరాజకీయాలు చేయడం వారికి రాదన్నారు.కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ సుభాన్,బాషా,మురళిధర్,మోయిన్,జంగాలి రామాంజిని, మాబాషా,సలిం,హేసన్, ద్వారకానాథ్,విజయ్,పీరా,జాకీర్,గాదిలింగ, మల్లికార్జున, కార్యకర్తలు పాల్గోన్నారు.

# మందకృష్ణకు పద్మశ్రీ పురస్కారం హర్షణీయం


మందకృష్ణ మాదిగను అభినందిస్తున్న టీడీపీ సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి

**హొళగుంద,మేజర్‌న్యూస్ ః** విప్లవనేత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కార ప్రకటనపై ఎమ్మార్పీఎస్ మాజీ ఆలూరు తాలూక అధ్యక్షుడు,టిడీపీ సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి హర్షణీయమని ఈ సందర్బంగా కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతు ఎబిసిడి వర్గీకరణకై నిరంతర రాజీలేనిపోరాటం బహుజనుల బావితరాలకు బాసటగా నిలిచి అంబేద్కర్ ఆశయాలే ఆయువుగా వాటి సమాంతర సాధనకై మందకృష్ణ పోరాటలు చేశారన్నారు.విశిష్ట పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మందకృష్ణకు శాల్వను కప్పి హృదయపూర్వ కంగా ఆయన అభినందలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అశోక్‌కుమార్ పాల్గోన్నారు.

# కనీస మద్దతు ధర చట్టం చేయాలి

**– ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య**

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్:** రైతులు పండించిన పంటలకు పార్ల మెంట్‌లో కనీస మద్దతు ధర చట్టం చేయాలనిఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా, రైతు సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు ఆదివారం పత్తికొండలో అంబేద్కర్ సర్కిల్ కూడలి నుండి నాలుగు స్తంభాల వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఏఐటీయుసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టి కంఠయ్య, సీఐటీయు నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు నల్ల వ్యవసాయ చట్టాలను దొడ్డిదారిన తిరిగి అమలు చేయాలనే ప్రయత్నం చేస్తుందని, గతంలో హామీ ఇచ్చిన వాటిని నేటివరకు అమలు చేయలేదని, పంటలకు కనీస మద్దతు ధర చట్టం, స్వామినాథన్ కమీషన్ సిఫారసు మేరకు చేయాలని, రైతు రుణ మాఫీ చేయాలని నాయకులు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామాం జనేయులు, ఏపి రైతుసంఘం నియోజకవర్గ కార్యదర్శి సురేంద్రకుమార్, ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి రంగన్న, సీఐటీయు నియోజకవర్గ అద్యక్షులు కాశీ, తదితరులు పాల్గొన్నారు.





ఎఆర్ అడిషినల్ ఎస్పీ చంద్రబాబు

### ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక

## జిల్లా పోలీసుశాఖలో..

# ప్రశంసాపత్రాలు

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా పోలీసు శాఖలో అత్యుత్త సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా చేతులు మీదుగా అవార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, ఐపిఎస్ నంద్యాల డిఎస్పీ జావలి, అడిషినల్ ఎస్పీ యుగంధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



డోన్ డిఎస్పీ శ్రీనివాస్



ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్



ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్



సిసిఎస్ సిఐ సురేష్‌కుమార్



డిసిఆర్‌బి సిఐ క్రిష్ణయ్య



నంద్యాల వన్‌టౌన్ సిఐ సుధాకర్‌రెడ్డి



ఆత్మకూరు సిఐ రాము



పాణ్యం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి



ఆళ్లగడ్డ టౌన్ ఎస్ఐ నగీన



డోన్ ఎస్ఐ మమత



ఎఎస్ఐ సుబ్బారెడ్డి



ఎస్ఐ సురేష్



ఆర్ఎస్ఐ కాళిచరణ్



బండిఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్



ఎఎస్ఐ బాష

# విశ్వ హిందూ పరిషత్ సేవా కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలి

● విహెచ్‌పి క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మళ్ళ సత్యం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్ సేవా కార్యక్రమాలు అన్ని రంగాలలో విస్తరించి విశేష సేవలు నిర్వహిస్తుందని విశ్వ హిందు పరిషత్ క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల్ల సత్యం తెలిపారు. ఆదివారం కర్నూల్ లోని టీ.జీ .గోపాల్ శెట్టి సమావేశ భవనంలో విశేష సంపర్క విభాగం రాష్ట్ర ప్రముఖ్ టి.ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన విశ్వ హిందూ పరిషత్ విశేష సంపర్క విభాగం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం లో గుమ్మల్ల సత్యం మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇంకా విశ్వహిందూ పరిషత్ గురించి తెలియని వర్గాల దగ్గరకు వెల్లి చేస్తున్న సేవా



కార్యక్రమాలు,సామాజిక, ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి వివరించాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి, వై.విష్ణువర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో, ప్రధాన నగరాలలో, పట్టణాలలో ఉన్నత స్థాయి అధికారులతో, ప్రజాప్రతినిధులతో, పారిశ్రామిక వేత్తలతో, వైద్యులతో వ్యాపారులతో, స్థానిక సంస్థలప్రజాప్రతినిధులతో,ఆధ్యా త్మిక, సామాజిక, ధార్మిక, కుల సంఘాల ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనాలు, చర్చా వేదికలు ప్రతినెలా నిర్వహించి హిందూ సమాజ సంఘటన కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర స్థాయి సమావేశంలో కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ లక్కిరెడ్డి అమరసింహారెడ్డి, కర్నూలు జిల్లా ప్రముఖ్ శివపురం నాగరాజు, నాయకులు హేమామా లిని, అన్నపూర్ణమ్మ, వసుంధర, వెంకటరత్న మయ్య, వెంకారెడ్డి, సుధాకర్, దేవేందర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### నేటి " ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# కార్యక్రమం" రద్దు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షల బందోబస్తు విధులలో పోలీసు అధికారులు ఉన్న కార ణంగా సోమవారం జరగాల్సిన " ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము" రద్దు చేసినట్లు కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ , ప్రయాసలతో జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం"కు రావద్దని కర్నూల్ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ తెలిపారు

# అంతర్జాతీయం

రౌండప్ 2024

- భారత్‌లో 2022లో కొత్తగా 14.1 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఆ ఏడాది సుమారు 9.1 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు. ఎక్కువ శాతం భారతీయుల్లో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.
- ఉత్తర ప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో ఉన్న హిందూ దేవతా విగ్రహాలకు 31 ఏళ్ల తర్వాత పూజలు పునఃప్రారంభమయ్యాయి.
- గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచింది.
- దేశంలో మొత్తం 718 మంచు చిరుతలు ఉన్నట్లు 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' తొలిసారి నిర్వహించిన శాస్త్రీయ గణనలో తేలిందని కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ తెలిపింది.
- దేశంలోని 41 శాతం మంది జనాభా వంటకు ఇంధనంగా ఇప్పటికీ కట్టెలు, ఆవు పేడ వంటి ఇతర బయోమాస్ పదార్థాలను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది.
- తమిళనాట ప్రముఖ యువ హీరో విజయ్.. తమిళగ వెట్రి కళగం (తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.
- వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లు (యూసీసీ) కు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో యూసీసీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది.
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 మధ్యంతర బడ్జెట్‌కు లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది
- ఎన్సీపీ అధినేత శరద్ పవార్ పార్టీ పేరు మారింది. ఇక నుంచి తమ పార్టీ పేరును 'ఎన్సీపీ- శరద్‌చంద్ర పవార్'గా మారుస్తున్నట్టు ఆయన తెలిపారు.
- భారత్‌లో టీబీ.. కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. 2015 కేసుల సంఖ్య మిలియన్ వరకు ఉండగా.. 2023 నాటికి 0.26 మిలియన్లకు తగ్గింది.
- మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఒక ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధ్వంసం చేసి, దానిపై మసీదు నిర్మించాడని 1920 నాటి బ్రిటిష్ ప్రభుత్వ గెజిట్ రికార్డులు చెబుతున్నాయని ఆగ్రా పురావస్తుశాఖ ఒక ఆర్టీఐ సమాధానంలో వెల్లడించింది. అయితే ఏఎస్ఐ తన సమాధానంలో 'శ్రీకృష్ణ జన్మభూమి' అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు
- కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షల్లో అక్రమాలను అరికట్టేందుకు రూపొందించిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు -2024ను లోక్‌సభ ఆమోదించింది. పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు, కోటి రూపాయల దాకా జరిమానా విధిస్తారు.
- టైఫాయిడ్ జ్వరంపై హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ తయారుచేసిన టైఫాయిడ్ కంజుగేట్ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తున్నదని నిర్ధారించారు.
- ఐఐటీ, కాన్పూర్ దేశంలోనే మొట్టమొదటి హైపర్‌వెలాసిటీ ఎక్స్‌పాన్షన్ టన్నెల్ టెస్ట్ ఫెసిలిటీని నిర్మించి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష విజయంతో అధునాతన హైపర్‌సానిక్ టెస్టింగ్ సామర్థ్యం కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. ఎస్2 అని పిలిచే ఈ సదుపాయానికి జిగర్తాండ అనే మారుపేరు కూడా ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రంలోని అధికార బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో దాదాపు రూ.1,300కోట్ల విరాళాలు వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అధిక విరాళాలు పొందిన పార్టీగా బీజేపీ నిలిచింది.
- 2070 నాటికి భారత్ నెట్ జీరో ఎమిషన్ (కర్బన ఉద్గారాలు)స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నదని నిర్మలాసీతారామన్ తెలిపారు.
- ఎలక్టోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది.
- ప్రధాని నరేంద్ర మోదీ కొత్తగా ఉచిత విద్యుత్ పథకం పీఎం సూర్య ఘర్ : బిజ్లీ ముఫ్త్ యోజన పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా ప్రజలకు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తారు.
- భారత్‌కు చెందిన యూపీఐ ఆధారిత చెల్లింపులు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభం అయ్యాయి.
- దేశంలో అత్యంత ప్రజాధరణ కలిగిన ముఖ్యమంత్రిగా ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ నిలిచారు.
- మధ్యప్రదేశ్ తులసీపీఠం వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త రామభద్రాచార్య, ప్రముఖ ఉర్దూ కవి, హిందీ సినీ గేయ రచయిత గుల్జార్‌లను జ్ఞానపీఠ్ పురస్కారం వరించింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శ్రీహరికోట నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. మూడో తరం వాతావరణ శాటిలైట్ 'ఇన్‌శాట్-3డీఎస్'ను భూకక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. 'నాటీ బాయ్' అని శాస్త్రవేత్తలు ముద్దుగా పిలిచే 2,274 కిలోల బరువు గల ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ రాకెట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది.వాతావరణ పరిశీలనను మెరుగుపరచడానికి, భూమి, సముద్ర ఉపరితలాల్ని పర్యవేక్షించడానికి ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు.
- అధిక రెజల్యూషన్ గల ఫొటోలు తీసే ఇస్రో రెండో తరంలోని మొదటి ఉపగ్రహమైన కార్టోశాట్-2ను విజయవంతంగా భూ వాతావరణంలోకి తీసుకొచ్చినట్టు ఆ సంస్థ వెల్లడించింది



- రేడియో ప్రెజెంటర్ సయానీ ముంబైలో కన్నుమూశారు. అమీన్ సయానీ 50 వేలకు పైగా రేడియో కార్యక్రమాలు నిర్వహించి రేడియో మ్యాస్ట్రోగా పేరు తెచ్చుకున్నారు.
- భారత న్యాయవ్యవస్థలో భీష్మ పితామహుడిగా పేరు గడించిన ప్రముఖ న్యాయవాది ఫాలీ ఎస్ నారీమన్ (95) కన్నుమూశారు.
- జమ్ములో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింకుపై నిర్మించిన దేశంలోనే అత్యంత పొడవైన రైలు సొరంగాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.
- జైన మతానికి చెందిన ప్రఖ్యాత ధర్మకర్త జైన మత 108వ గురువు, నగ్న ముని ఆచార్య విద్యాసాగర్ జీ మహరాజ్ తుదిశ్వాస విడిచారు.
- మహారాష్ట్ర మాజీ సీఎం మనోహర్ జోషి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. 1995 నుంచి 1999 వరకు మహారాష్ట్ర సీఎంగా, 2002 నుంచి 2004 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పని చేశారు.
- దేవాలయాలపై పన్ను విధించే బిల్లును కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. దీని ప్రకారం రూ. కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలు తమ ఆదాయంలో పది శాతం ప్రభుత్వానికి చెల్లించాలి.
- మైతీ వర్గీయులను ఎస్టీల జాబితాలో చేరుస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వును మణిపూర్ హైకోర్టు రద్దు చేసింది.
- ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లను కేంద్రం ఇటీవల రద్దు చేసింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ది భారతీయ న్యాయ సంహిత 2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఆ మూడు బిల్లులో పార్లమెంట్‌లో పాసయ్యాయి. జూలై ఒకటో తేదీ నుంచి ఆ కొత్త న్యాయ చట్టాలు అమలవుతాయి.
- శరద్ పవార్ తన వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తుగా 'బూర ఊదుతున్న మనిషి' ని ఎంచుకున్నారు. శరద్ చంద్ర పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని ఆయన సోదరుడి కుమారుడు అజిత్‌పవార్ చీల్చాడు. న్యాయస్థానం చివరకు అజిత్ పవార్ వర్గానిదే అసలైన ఎన్సీపీగా నిర్ధారిం చింది. దాంతో ఎన్సీపీ పాత గుర్తు అయిన గోడ గడియారం అజిత్ పవార్ వర్గానికి సొంతమైంది.
- ఆదిత్య-ఎల్1 ఉపగ్రహంలోని 'ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజీ ఫర్ ఆదిత్య (పాపా)' పేలోడ్ విజయవంతంగా పనిచేస్తున్నదని ఇస్రో తెలిపింది.
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారకలో అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు' ను ప్రారంభించారు.
- గత ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 275 కస్టడీ రేప్ కేసులు నమోదయ్యాయి. జైలులో మహిళా ఖైదీలపై అత్యాచార కేసులకు సంబంధించి ఉత్తరప్రదేశ్ , మధ్యప్రదేశ్ తొలి రెండు స్థానాలలో ఉన్నాయి.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో త్వరలో చేపట్టనున్న గగన్‌యాన్ యాత్ర ద్వారా అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లాను ప్రధాని నరేంద్రమోదీ దేశానికి పరిచయం చేశారు.
- జాతీయ పౌరుల రిజిస్టర్(ఎన్ఆర్సీ)ని తమ రాష్ట్రంలో అమలు చేయాలని మణిపూర్ శాసన సభ మరోసారి తీర్మానం చేసింది.
- కోల్‌కతాకు చెందిన భరతనాట్య, కూచిపూడి నృత్య కళాకారుడు అమర్‌నాథ్ ఘోష్‌ను అమెరికాలో దుండగులు కాల్చిచంపారు.
- ఖనిజాల హక్కులపై పన్ను విధించే అధికారాన్ని భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని, ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఇచ్చిందని సుప్రీంకోర్టు పేర్కొంది.
- దేశంలో చిరుతల సంఖ్య(అంచనా) పెరిగింది. 2018లో దేశ వ్యాప్తంగా 12,852 చిరుతలుండగా 2022 నాటి ఆ సంఖ్య 13,874కు చేరుకున్నది.
- దేశంలో 2029 నుంచి లోక్‌సభతోపాటే అన్ని రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి లా కమిషన్ సిఫారసు చేసింది.
- ఒక అపరిచిత మహిళను 'డార్లింగ్' అని పిలవడం లైంగిక వేధింపుల కిందకే వస్తుందని, చట్ట ప్రకారం నిందితుడు శిక్షార్హుడేనని కలకత్తా హైకోర్టు స్పష్టంచేసింది.
- ప్రసిద్ధ గాయకుడు, భగవద్గీత గాన, ప్రవచన, ప్రచారకర్త, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎల్‌వీ గంగాధరశాస్త్రికి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది.
- ప్రసిద్ధ కూచిపూడి కళాకారులు రాజారెడ్డి, రాధారెడ్డిలను అకాడమీ రత్నలుగా సంగీత నాటక అకాడమీ ఎంపిక చేసింది.
- ప్రముఖ కర్ణాటక సంగీత కళాకారిణి శ్వేతాప్రసాద్ 2022-23 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్‌కు ఎంపికయ్యారు.
- బీఎస్ఎఫ్ దళంలో తొలి మహిళా స్నైపర్‌గా సబ్ ఇన్‌స్పెక్టర్ సుమన్ కుమారి గుర్తింపు పొందారు.
- దేశంలోనే మొట్టమొదటి నదీ గర్భ మెట్రో మార్గాన్ని ప్రధాని మోదీ పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ప్రారంభించారు. హౌరా మెట్రో స్టేషన్ దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్. ఇది భూ ఉపరితలానికి 32 మీటర్ల లోతులో ఉంటుంది.
- దేశంలో ప్రభుత్వ సారధ్యంలోని తొలి ఓటీటీ ప్లాట్‌ఫాం సీస్పేస్ (CSpace)ను కేరళ సీఎం పినరయి విజయన్ ప్రారంభించారు.
- కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత చాట్‌జీపీటీకి పోటీగా దేశీయంగా అభివృద్ధి చేసిన భారత్‌జీపీటీ 'హనుమాన్' త్వరలో అందుబాటులోకి రానున్నది. ఈ లాంగ్వేజ్ మోడల్ తెలుగు, హిందీ, తమిళం సహా 11 దేశీయ భాషల్లో సేవలందిస్తుంది.
- దేశంలోనే మొదటి జెనరేటివ్ ఏఐ టీచర్‌ను కేరళలోని ఓ స్కూల్ తమ విద్యార్థుల కోసం తీసుకొచ్చింది. తిరువనంతపురం కేటీసీటీ ఉన్నత పాఠశాలలో హ్యూమనాయిడ్ ఏఐ టీచర్ 'ఐరిస్'ను ఆవిష్కరించారు. రోబోటిక్స్, జెనరేటివ్ టెక్నాలజీని ఉపయోగించి 'మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.
- వ్యూహాత్మక నౌకా స్థావరమైన ఐఎన్ జటాయును లక్షద్వీప్ దీవుల్లోని మినీకాయ్ ద్వీపంలో భారత ప్రభుత్వం ప్రారంభించింది.
- సమాజ సేవకురాలు, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభ ఎంపీగా రాష్ట్రపతి ముర్ము శుక్రవారం నామినేట్ చేశారు.ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి
- కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు.
- సముద్రంపై సైనిక గస్తీలో అత్యంత కీలకమైన మానవ రహిత వాహనం 'హీవ్' (అధిక సామర్థ్య స్వయం ప్రతిపత్తి జలాంతర్గ వాహనం) పరీక్షలు విజయవంతమయ్యాయని డీఆర్‌డీవో వెల్లడించింది. కొచ్చిలోని కొచిన్ షిప్‌యార్డ్ వద్ద నిర్వహించిన మొదటి 'ఉపరితల రన్'లో 'హీవ్' అన్ని రకాల లక్ష్యాల్ని పూర్తి చేసిందని డీఆర్‌డీవో తెలిపింది.
- మిజోరాం అసెంబ్లీకి తొలిసారిగా ఓ మహిళ స్పీకర్‌గా ఎంపికయ్యారు. జోరమ్ పీపుల్స్ మూవ్ మెంట్ నాయకురాలు, ఎమ్మెల్యే బారిల్ వన్నెహ సాంగిని మార్చి 7న జరిగిన అసెంబ్లీ సెషన్‌లో స్పీకర్‌గా ఎంపికయ్యారు.
- ద్వారకా ఎక్స్ ప్రెస్ 8 లైన్ల రహదారిను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇది దేశంలోనే తొలి ఎలివేటెడ్ రోడ్. 8 లైన్ల రహదారితో దేశ రాజధాని ఢిల్లీ-గురుగ్రామ్ వద్ద రద్దీ తగ్గనుంది
- కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు సుఖ్‌బీర్ సింగ్ సంధూ , జ్ఞానేశ్ కుమార్ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టారు.
- జమిలి ఎన్నికల నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ రిపోర్టును రాష్ట్రపతి ముర్ముకు అందజేశారు. మొదటగా లోక్‌సభ, అసెంబ్లీ లకు ఒకేసారి ఎన్నికలు నిర్వ హించాలి, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిం చాలి. ఒకవేళ హంగ్ ఏర్పడితే అప్పుడు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి.

# క్యారమ్స్ విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేత



సీనియర్ పాత్రికేయుడు రాముడు, వీరచంద్ర యాదవ్ టీంలకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యారమ్స్ పోటీలో సీనియర్ జర్నలిస్ట్, నేటి దినపత్రిక 'సూర్య' ఆదోని డివిజన్ ఇంచార్జ్ రాముడు, ఉపాధ్యాయుడు వీరచంద్ర యాదవ్‌ల టీమ్ ప్రతిభ ను కనబరిచారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఆదివారం మున్సిపల్ కమీషనర్ ఎం. కృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ శాంతల ఆధ్వర్యంలో 76వ ఘనతంత్ర దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యారమ్స్ లో గెలుపొందిన రాముడు,రవిచంద్రయాదవ్‌లకు ప్రశంసాపత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కర్నూలు పెరేడ్ మైదానంలో వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. దేశభక్తి, జానపద గేయాలకు విద్యార్థులు నృత్యం చేశారు. ప్రభుత్వ, పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేశవరెడ్డి కాన్సెప్ట్ స్కూల్, శ్రీలక్ష్మి ఇంగ్లీషు మీడియం స్కూల్, దేవనకొండ, కృష్ణగిరి కెజిబివి పాఠశాలల, ఎథీనా స్కూల్ విద్యార్థులు ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ప్రదర్శనల అనంతరం విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష అభినందింది ప్రోత్సాహకాలను అందించారు.

# ప్రైవేటు విద్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని ప్రైవేట్ విద్యాలయాల్లో ఆదివారం 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పద్మవిద్య వికాస్ స్కూల్, శ్రీసత్యసాయి స్కూల్, శ్రీవిద్యానికేతన్, శ్రీశారద విద్యానికేతన్ తదితర స్కూళ్ళ నందు ఆయా కరస్పాండెంట్లు బడేసాహెబ్, జి.రమణ తదితరుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా స్కూళ్ళ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొర్నిపాడు జడ్పిహెచ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమై న దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు హెచ్ ఎం శ్రీనివాసరావు. చైర్మన్ నగిరి సుధాకర్ ఆధ్వర్యంలో త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు అనం తరం శ్రీనివాసరావు మాట్లాడుతూ 76గణ తంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటు న్న సందర్భంగా విద్యార్థులకు. ఉపాధ్యా యులకు శుభాకాంక్షలు తెలిపారు అనంత రం వారు మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలు అర్పించడం ద్వారా భారతదేశనికి స్వాతం త్ర్యం లభించిందని అనంతరం సర్వ సత్తాక



ప్రజాస్వామ్య లౌకిక ఘనతంత్ర రాజ్యాంగా న్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా 1950 జనవరి 26వ తేదీన భారతదేశం రిపబ్లిక్ గా ఏర్పాటు కావడం జరిగింది అని అయ న అన్నారు తద్వారా ప్రతిఒక్కరికి ఆడమగ బేధం లేకుండా పౌరుడికి రాజకీయ ఆర్థిక సామజిక సమానత్వం పొందెందుకు అవ కాశం లభించిందని అయన అన్నారు విద్యార్థులు ఆ మహనీయుల అడుగు జాడ ల్లో నడవాలని వారిని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని అయన కోరారు అనంతరం విద్యార్థులకు అటల పోటీలు నిర్వహించి బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శ్రీని వాసరావు. చైర్మన్ నగిరి సుధాకర్. సిద్ది సత్యనారాయణ.బాలిరెడ్డి. ప్రసాద్. రమేష్. శ్రీధర్ శర్మ. లక్ష్మీనరసింహ యాదవ్. జిల్లా సుబ్బారాయుడు. బాలసుబ్బయ్య. రామకృ ష్ణ. శేఖర్ సిద్ది నారాయణ ఉపాధ్యాయులు జయలక్ష్మి. రవిప్రకాష్. చెన్నయ్య. మళ్ళీ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎంపీడీ వో కార్యాలయం దగ్గర ఎంపీపీ నసూరు ద్దీన్ జెండాను ఎగుర వేశారు. పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ సర్పంచ్ హైమా వతి, తహసీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ కుమారస్వామి, పోలీస్టేషన్ దగ్గర సీఐ గంగాధర్ ఎంఈవో కార్యాలయ ం దగ్గర ఎంఈవో రామాంజినేయలు, గోనె గండ్ల ఉన్నత పాఠశాల దగ్గర హెచ్ఎం నాగభూషణం, ఆయా పాఠశాలల దగ్గర ప్రదానోపాద్యాయులు జెండాను ఎగుర వేశారు. గోనెగండ్ల సంతమార్కెట్ నందు ఉన్న గాంధీజీ విగ్రహనికి అధికారులు పూలమాలవేశారు. గాజులదిన్నె ప్రాజెక్టు మోడల్ స్కూల్ దగ్గర జెండాను పాఠశాల ప్రిన్సిపల్ షహీనీ పర్విన్ ఎగురవేశారు. శ్రీ రామ్ స్కూల్ దగ్గర పాఠశాల ప్రధానోపా ద్యాలు సుబ్రమణేశ్వరరావు జెం డాను ఎగు రు వేశారు. అలాగే కులుమాల, హెచ్ కైర వాడి, వేముగోడు. పుట్టపాశం. తిప్పనూరు, పెద్దనూలటూరు, చిన్ననేలటూరు, పెద్దమరి వీడు,చిన్నమరివీడు, గాజులదిన్నె, పుట్టపా



శం, ఆగ్రహారం, బైలుప్పల, గంజహళ్లి, పిల్లిగుండ్ల, నెరుడుప్పల, వీరంపల్లి గ్రామా ల్లోని ప్రాధమిక పాఠశాలల్లో ఉపాధ్యా యులు జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని గుర్చి విద్యార్థులకు వివరించా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యద ర్శులు సతీష్ తాటికొండ వెంకటేశ్వర్లు, బైలుప్పల వెంకటేశ్వర్లు, సుబాన్, మలాంగ్, అనిల్కుమార్, గ్రామ పెదలు పాల్గున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కృష్ణగిరి మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండలంలో 76వ గణతంత్ర దినోత్స వ వేడుకలు వైభవంగా నిర్వహించారు.కృష్ణగిరి తహశీల్దార్ కార్యాల యలంలో తహశీల్దార్ డి.చంద్రశేఖర్,పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కె.మల్లికా ర్జున ,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ .జి.మోహన్ కుమార్ గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి చిన్న లక్ష్మప్ప,వెలుగు కార్యాలయంలో ఏపిఎం మహేష్,ఉపాధి కార్యాలయంలో ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్‌లు జెండా వందనం చేశారు.ఈ కార్యక్రమాలలో ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న ఉద్యోగులు ఏపిఓ నాగసులోచన,గ్రాయ నాయకులు పి.దామోదర్ నాయుడు, ఈ.జ్యోతిగౌడు,బి.చంద్ర,సుభాన్,వెంకటేశ్వర నాయుడు,లక్ష్మీ నారాయణ,ఇంకా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా గణతంత్ర దినోత్సవ "సంథింగ్ స్పెషల్"

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నంద్యాల జిల్లా సంథింగ్ స్పెషల్‌గా నిలిచింది. కొత్త జిల్లాగా ఏర్పడిన నంద్యాల జిల్లాలో గతానికి భిన్నంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈసారి ప్రభుత్వ శాఖల్లోని ఉన్నతాధికారులు మొదలుకొని క్రింది స్థాయి ఉద్యోగుల వరకు ప్రతి ఏడాది ఇచ్చే ప్రశంసా పత్రాలకు అందుకోలేదు. జిల్లా పోలీసుశాఖలో 60 మందికి అత్యుత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ఆ శాఖతో పాటు సబ్‌జైలు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు, టూరిజం, యాంకరింగ్ విభాగాలకు మరో పది ప్రశంసా పత్రాలు దక్కాయి. జిల్లాలో మొదటిసారిగా ప్రభుత్వశాఖ లకు గ్రేడింగ్‌తో పాటు ర్యాంకింగ్‌ను ప్రకటించారు. స్వాతంత్ర సమరయోధులు, వారి కుటుంబాలు కేవలం అహ్వానానికే పరిమితం అయ్యాయి. గణతంత్ర దిన్సోవ వేడుకల్లో ప్రశంసాపత్రాలను అందుకుంటామని భావించి న ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తీవ్ర నిరాశ చెందారు. ఆగస్టు 15న ప్రశంసాపత్రాలు అందుకోని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులకు జనవరి 26న చూస్తామని మాట ఇచ్చిన ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు ఉద్యోగుల నుంచి తీవ్ర వత్తిడిని అనుభవించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగిన ప్రభుత్వ శాఖల జిల్లా ఉన్నతాధికారుల్లో ఆ సంతోషం కనిపించలే దు. ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు మొదలుకొని క్రింది స్థాయి ఉద్యోగుల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిరాశ,



షీల్డ్ అందుకుంటున్న పంచాయితీరాజ్ శాఖ

నిస్పృహను నింపాయి. గణతంత్ర దినోత్సవ వేడుకల విజయవంతాన్ని అశ్వాదించకుండా అయా ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు వెనుదిరిగారు.నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 76వ గణతంత్ర దిన్సోవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో వేడుకల్లో ప్రభుత్వ శాఖ శఖటాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలు ఆలరిం చాయి. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. నంద్యాల జిల్లా 2022వ సంవత్స రంలో కొత్త జిల్లాగా ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు మూడు సార్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, రెండుసార్లు గణతంత్రదినోత్సవ వేడుకలను నిర్వహించా రు. ఆయా వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబాలను వేడుకలను పిలిచి ఘనంగా సన్మానిస్తూ



షీల్డ్ అందుకుంటున్న వ్యవసాయశాఖ

వచ్చారు. ఈసారి ఆయా కుటుంబా లు కేవలం అహ్వానా నికి మాత్రమే పరిమిత మయ్యాయి. ఇక పోతే జిల్లాలో మొదటి సారిగా ప్రభుత్వశాఖలకు గ్రేడింగ్ మరియు ర్యాంకింగ్‌లను ప్రకటించారు. ప్రభుత్వ శాఖల్లో 9 గ్రేడింగ్‌లు 5వ ర్యాంకు వరకు ఇచ్చారు. అందులో మొద టి మూడు స్థానాల్లో పంచాయితీరాజ్, వ్యవసాయశాఖ, డబ్ల్యుడి అండ్ సిడబ్ల్యు, రెవెన్యూ దక్కిం చుకోగా మిగిలిన స్థానాల్లో వరుసగా, గ్రేడింగ్‌లో వరుసగా ఎంహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యు, ఇ అండ్ ఎస్, ప్రొహిబిషన్ అండ్ ఎన్ఫోర్స్‌మెం ట్, జిఎస్‌డ బ్యుఎస్, టూరిజం శాఖలు నాలుగు, ఐదవ ర్యాంకులో నిలిచాయి. ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యో గులకు ప్రతి ఏడాది అందించే అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రాలు ప్రకటించలేదు. అయా శాఖలు ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ అలుముకోవడం స్పష్టంగా కనిపించింది. ఏంతో



షీల్డ్ అందుకుంటున్న వైద్య ఆరోగ్యశాఖ

ఆశతో ఎదురు చూసిన ఉద్యోగులు తీవ్ర అసహనానికి గురైనట్లు ప్రభుత్వ శాఖల ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు రోజు శనివారం రెవెన్యూ, మరి కొన్ని శాఖల అధిపతులు, అసోసియేషన్లు జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అయా ప్రతినిధుల నుంచి వచ్చిన విజ్ఞప్తిని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా దృష్టికి తీసుకొని వెళ్తానని మాట ఇచ్చినట్లు తెలుస్తోంది. జిల్లా పోలీసుశాఖతో పాటు అవార్డులు అందుకున్న మిగిలిన ఉన్నతాధికారులు, ఉద్యోగులతో పాటు గ్రేడింగ్ మరియు ర్యాంకింగ్ సాధించిన ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా జాయింట్ కలెక్టర్, ఐపిఎస్ నంద్యాల డిఎస్‌పి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

సూర్య



# గణతంత్ర దినోత్సవం అయితే..మాకేంటి..?

- గణతంత్ర దినోత్సవం రోజున పాఠశాలకు సెలవు
- జిల్లా విద్యాధికారి ఇన్‌చార్జి మండలంలో జెండాకు గౌరవం కరువు
- ఆదివారం కాబట్టే పాఠశాలకు సెలవు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మౌంట్‌కార్మెల్ పాఠశాల యాజమాన్యం




వేడుకలులేక నిర్మానుష్యంగా ఉన్న మౌంట్‌కార్మెల్ పాఠశాల

**కోసిగి మేజర్ న్యూస్:** జిల్లా విద్యాధికారి స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో గణతంత్ర దినోత్వం రోజున జాతీయ జెండాకు గౌరవం కరువైన సంఘటన కోసిగి గ్రామంలో చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా దేశ ప్రధానితోపాటు అన్ని రాజకీయపార్టీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్రదినోత్సవం వేడుకలు జరుపుకొని జాతీయజెండాకు సెల్యూట్‌చేసి తమ దేశభక్తిని చాటుకోవడం జరుగుతుంది. అయితే కోసిగిలోని మౌంట్‌కార్మెంట్ పాఠశాలలో గణతంత్రదినోత్సవం అయితే.. మాకేంటి..? ఆదివారం కాబట్టి పాఠశాలకు సెలవు ప్రకటించి గణతంత్ర దినోత్సవంను వారి కాలకృత్యాలు పూర్తిచేసుకొని అధికారుల దృష్టికి వెళ్ళిన తరువాత జాతీయజెండాను తూతూ..మంత్రంగా ఎగురవేసి చేతులు దులుపోవడం జరిగింది. గతణతంత్ర దినోత్సవం ఆదివారం కాబట్టి పాఠశాలకు సెలవు అనే విధంగా పిల్లలకు పాఠశాలకువచ్చి దినత్సోవ వేడుకలు జరుపుకోవాలని ఆదేశాలు జారీచేయ కుండా పాఠశాల సెలవుదినంగా ప్రకటించి దినోత్సవ వేడుకలను జరుపుకోవడానికి చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రతి ఇంటి నుండి తమ పిల్లలు వివిధ పాఠశాలలకు ఉదయాన్నేలేచి స్నానాలు పూర్తిచేసుకొని మంచి బట్టలు వేసుకొని జాతీయజెండాను చేతిలో పట్టుకొని పాఠశాలకు బయలుదేరుతున్న తోటి విద్యార్థులను చూసి మౌంట్‌కార్మెల్ పాఠశాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు మీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోరా.. పాఠశాలకు ఎందుకు వెళ్ళలేదు..? అని తమ పిల్లలను ప్రశ్నించాగా.. తమ పాఠశాల యాజమాన్యం ఎలాంటి ఆదేశాలు జారీచేయలేదని.. పాఠశాలకు ఆదివారం కాబట్టి సెలవు అని చెప్పడంతో తల్లిదండ్రులు అయోమయానికి గురయ్యారు. దీనితో కొంత మంది తల్లిదండ్రులు, దేశభక్తి కలిగి ఉన్నవారు విలేకర్లను సంప్రదించగా విలేకర్లు విద్యాధికారి శోభారాణి దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. విద్యాధికారి పాఠశాల యాజమాన్యంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోలేదా..? జెండా ఆవిష్కరణ చేయలేదా.. అని ప్రశ్నించగా వెంటనే హుటాహుటిన అక్కడే ఉండే హాస్టల్ విద్యార్థులతో 9:30గంటలపైనే జెండా ఆవిష్కరణ చేపట్టి గప్..చుప్‌గా ఉండిపోయారు. ఈ విషయం తెలుసుకున్న విద్యాధికారి శోభారాణి పాఠశాలను తనిఖీచేసి గణతంత్రదినోత్సవం వేడుకలు రోజున ఎందుకు బడి తెరవలేదని.. విద్యార్థులు ఎందుకు పాఠశాలకు రాలేదని..? ప్రశ్నించగా.. ఆదివారం కాబట్టి సెలవు అని.. విద్యార్థులు రాలేదని.. జెండా ఆవిష్కరణ చేయడం కొద్దిగా ఆలస్యం అయిందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. అలాగే జెండా ఆవిష్కరణ చేపట్టకుండా ఉండడంపై విద్యాధికారి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈవిషయాన్ని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళతామని చెప్పడంతో పాఠశాల యాజమాన్యం జెండా ఆవిష్కరణ చేపట్టడంలో సమయం ఆలస్యమైందని క్షమాపణ కోరుతున్నామని తెలపడం జరిగింది. మౌంట్‌కార్మెల్ పాఠశాల విద్యార్థులలో దేశభక్తిని పెంచుతుందో.. లేక కనుమరుగు చేయనుందా.. తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి పాఠశాలపై కఠినచర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, దేశభక్తులు డిమాండ్ చేస్తున్నారు.



పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న విద్యాధికారిణి

# అరికెర గ్రామంలో హత్య బాధకరం

- హత్యకు గురైన ఈరన్న కుటుంబాన్ని కురువ కార్పొరేషన్ ఛైర్మన్, ఎంపి పరామర్శ

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆలూరు మండలం అరికెర గ్రామంలో జరిగిన హత్య బాధకరమని కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, కర్నూలు జిల్లా ఎంపి బస్తిపాటి నాగరాజులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ, శుక్రవారం జరిగిన హత్య ఘటనపై దేవేంద్రప్ప స్పం దించారు. కురువ ఈరన్న హత్య ఘటన బాధకరమన్నారు. హత్యకు పాల్పడిన ఎంతటివారైనా, చివరకు తమ పార్టీ నేతలైనా ఉపేక్షించేది లేదన్నారు.



మాట్లాడుతున్న కురువ కార్పొరేషన్ ఛైర్మన్, ఎంపి

# యువకుడి ఆచూకీ లభ్యం

- సిఐ రాముకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సూసైడ్ లేఖ రాసి రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయిన నిరంజన్ వలి అనే యువకుడి ఆచూకీని ఎట్టకేలకు పోలీసులు తెలుసుకున్నారు. అప్పుల బాధతో సూసైడ్ లేఖ నిరంజన్ ఇంటి నుంచి వెళ్ళిపోవడంతో తండ్రి పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలతో పలు ప్రాంతాల్లో జల్లెడబట్టిన పోలీసులు ఎట్టకేలకు యువకుడి ఆచూకీని తెలుసుకున్నారు. విజయవాడ ఏలూరు రోడ్డులోని కొత్త ఆసుపత్రి వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండడం చూసి విజయవాడ పోలీసులు ఆసుపత్రిలో చేర్పించి వైద్య చికిత్సలు చేయించినట్లు సిఐ రాము తెలిపారు. నిరంజన్ విజయవాడలో క్షేమంగా ఉన్నాడని వారి తల్లిదండ్రులకు తెలియజేసి వారి విజయవాడకు పంపడం జరిగింది. ఎంతో కష్టపడి యువకుడి ఆచూకీని తెలుసుకున్న సిఐ రాముతో పాటు పోలీసులకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.



విజవాడలో దొరికిన నిరంజన్ వలి

# ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న డిఎస్‌పి శ్రీనివాసులు

**డోన్, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణాల చేతుల మీదుగా ఆదివారం డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డోన్ పోలీసు సిబ్బంది, ప్రముఖులు డోన్ డిఎస్‌పి శ్రీనివాసులకు అభినందనలు తెలియజేశారు.



# మున్సిపాలిటీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా భూమా అఖిలప్రియ హాజరయ్యారు. ఆమె జెండా ఎగురవేసి మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్ బాబు, వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ హుస్సేన్ భాష , టిడిపి నాయకులు సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి ,ఎయిర్టెల్ శేఖర్ రెడ్డి ,చింతకుంట రామ్ శేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్ , రామాచారి, బద్రి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కెవి సుబ్బారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భరతమాత, సిపాయిల వేషధారణలతో మూడు రంగుల జెండా చేత పట్టుకుని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఇంటి వద్దకు వెళ్లి ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులతో కాసేపు ముచ్చటించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబన్న, అధ్యాపకులు శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల తో ఎంఎల్‌ఏ అఖిల ప్రియ

# యోగాలో అవినాష్ శెట్టికి ఉత్తమసేవా ప్రశంస పత్రం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** యోగా మాస్టర్ అవినాష్ శెట్టికి ఉత్తమ ప్రశంసా పత్రం దక్కింది. ఆదివారం కర్నూలు పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అవినాష్‌కు ప్రశంసా పత్రం అందించారు. 2012లో జిల్లాలో యోగ శిక్షణా శిబిరాలు నిర్వహణను ఆయన ప్రారంభించారు. 12 సంవత్సరాలుగా యోగా రంగంలో ఆయన చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించింది. వందలాది మందికి యోగాలో శిక్షణ ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలో 100 మంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. 8 మంది అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. కరోనా సమయంలో వ్యాధి బారిన పడ్డ వారికి యోగా ద్వారా ట్రీట్‌మెంట్ ఇవ్వడంలో అవినాష్ శెట్టి కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం జాతీయ యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కార్య వర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో యోగాకు మరింత ఆదరణ తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అవినాష్ శెట్టి చెప్పారు.



ఉత్తమ ప్రశంసా పత్రం అందించిన జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష

# వాడవాడలా గణతంత్ర వేడుకలు

- లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాల్లో పతాకావిష్కరణ
- క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించిన కలెక్టర్ రంజిత్‌బాష
- కలెక్టరేట్‌లో పతాకాన్ని ఆవిష్కరించిన జెసి నవ్య
- సమాచారశాఖ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిడి జయమ్మ



జాతీయ పతకానికి గౌరవ వందనం చేస్తున్న డీడీ జయమ్మ



జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న ఉప లోకాయుక్త రజిని



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న ఏపీ మానవ హక్కుల కమిషన్ పౌర సంబంధాల అధికారి హనుమంతరెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు నగరంలో వాడవాడలా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. స్థానిక లోకాయుక్త కార్యాలయంలో ఉపలోకాయుక్త పి.రజని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోలీసుల నుండి ఆమె గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఏపి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రజా పౌరసంబంధాల అధికారి పి.హనుమంతరెడ్డి ఆవిష్కరించారు. స్వతంత్ర భారత దేశంలో రాజ్యాంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వెంకోబురావు, కెఇ శ్రీదర్, కమిషన్ విభాగాధికారి జి.సునీత, బోగ్గరం తారక నరసింహ కుమార్, సురేష్‌బాబు, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష జాతీయ పతకాన్ని ఆవిష్కరించగా, జాయింట్ కలెక్టర్ నవ్య కలెక్టరేట్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని సమాచార శాఖ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాణం గురించి ఆమె వివరించారు.